# శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

అడ్మిన్  ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా – తెలంగాణ

## తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

**13-08-2026 నుండి 19-08-2026**

**గత మూడు రోజుల వాతావరణం:**

గత మూడు రోజులుగా, వాతావరణం మేఘావృతమై, మధ్య మధ్యలో ఎండ, అప్పుడప్పుడు వర్షాలు కురిసే అవకాశం ఉంది. గాలిలో తేమ ఎక్కువగా ఉంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 28 నుండి 29 డిగ్రీల సెల్సియస్ మరియు కనిష్ఠ ఉష్ణోగ్రత 22 నుండి 23 డిగ్రీల సెల్సియస్ గా నమోదైంది.

**రాబోయే ఐదు రోజుల వాతావరణ సూచన**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం పగటి ఉష్ణోగ్రతలు 28 నుండి 29 డిగ్రీల సెల్సియస్ మధ్య రాత్రి ఉష్ణోగ్రతలు 22 నుండి 23 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**మొదటి రోజు (13/08/2026 08:30 గంటల నుండి 14/08/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. " బలమైన ఉపరితల గాలులు (30–40 కి.మీ./గంట వేగంతో) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడ వీచే అవకాశం ఉంది.

**రెండవ రోజు (14/08/2026 08:30 గంటల నుండి 15/08/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది." బలమైన ఉపరితల గాలులు (30–40 కి.మీ./గంట వేగంతో) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడ వీచే అవకాశం ఉంది.

**మూడవ రోజు (15/08/2026 08:30 గంటల నుండి 16/08/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది." హెచ్చరికలు లేవు.

**నాలుగవ రోజు (16/08/2026 08:30 గంటల నుండి 17/08/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది." హెచ్చరికలు లేవు.

**ఐదవ రోజు (17/08/2026 08:30 గంటల నుండి 18/08/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది." హెచ్చరికలు లేవు.

**కూరగాయలు**

- వర్షాల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించి, ఆరోగ్యవంతమైన మొక్కలను పొందేందుకు రక్షిత పరిస్థితుల్లో కూరగాయల నర్సరీలను ఏర్పాటు చేయాలి.
- వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున తోటల్లో నీరు నిల్వ లేకుండా వెంటనే కాలువలు ఏర్పాటు చేసి అదనపు నీటిని బయటకు పంపించాలి. నారు మొక్కలు త్వరగా పెరగడానికి అధిక మోతదులో నత్రజని ఎరువులను వాడటం లేదా అధిక నీటి తడులు ఇవ్వడం లాంటి ప్రయత్నాలు చేయరాదు.
- నీరు నిల్వ ఉండటం వల్ల నారు కుళ్లు తెగులు, ఎండు తెగులు వంటి తెగుళ్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది.
- నారు కుళ్ళు తెగులు నివారణకు మాంకోజెబ్ @2.5 గ్రా./లీ లేదా మెటలాక్సీల్@2 గ్రా./లీ నీటిలో కలిపి పిచికారీ చేయాలి
- ఎకరాకు 20 పసుపు + 20 నీలం జిగురు అట్టలు ఏర్పాటు చేసి వైరస్ తెగుళ్లను వ్యాప్తి చేసే తెల్లదోమ, తామర పురుగులను నియంత్రించాలి.
- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులను మరియు వైరస్ తెగుళ్ల వాహకాలను నివారించడానికి ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ/లీ లేదా ఫిప్రోనిల్ @ 2 మి.లీ/లీ నీటిలో కలిపి నీటిలో కలిపి పిచికారీ చేయాలి
- నారు మొక్కలు పీకడానికి 7-10 రోజుల ముందుగా క్రమక్రమంగా నీటి తడులు తగ్గించుట వలన నారు దృడంగా తయారవుతుంది.
- వాతావరణ పరిస్థితులు, టమాట, మిరప, వంకాయ, క్యాబేజీ మరియు కాలీఫ్లవర్ వంటి పంటల నారు నాటడానికి అనుకూలంగా ఉన్నాయి. ఆరోగ్యవంతమైన, వ్యాధి రహిత నారును మాత్రమే ప్రధాన పొలంలో నాటాలి.
- అధిక తేమ కారణంగా బూజు తెగులు, ఆకు మచ్చ తెగులు మరియు కొమ్మ కుళ్ళు , కాయ కుళ్ళు వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. పంటలను తరచూ పరిశీలించి వ్యాధి సోకిన ఆకులు, కొమ్మలను తొలగించి నాశనం చేయాలి. తరువాత మాంకోజెబ్ @ 2.5 గ్రా. ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటే మెటలాక్సిల్ + మాంకోజెబ్ @ 2 గ్రా. ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.
- **మిరప (నర్సరీ దశలో డ్యాంపింగ్ ఆఫ్ నిర్వహణ – తక్కువ వర్షపాత పరిస్థితులలో నిర్వహణ పద్ధతి)**
  - 15–20 సెం.మీ. ఎత్తైన, నీరు నిల్వ కాకుండా ఉండే నర్సరీ మడులను ఏర్పాటు చేయాలి. విత్తనాలను ట్రైకోడెర్మా ఆస్పెరెల్లం @ 10 గ్రా./కిలో విత్తనం లేదా క్యాప్టాన్/థైరమ్ @ 3 గ్రా./కిలో విత్తనంతో శుద్ధి చేయాలి. నారుకుళ్ళు లక్షణాలు కనిపిస్తే మెటలాక్సిల్ + మ్యాంకోజెబ్ (రిడోమిల్ గోల్డ్ MZ 68 WG) @ 2.5 గ్రా./లీటరు లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ @ 3 గ్రా./లీటరు ద్రావణంతో నర్సరీ మడులను డ్రెంచింగ్ చేయాలి. నీరు నిల్వ కాకుండా సరైన నీటి పారుదల కల్పించాలి.
  - నర్సరీలో వరుసల పద్ధతిలో విత్తనాలు వేయాలి. దీని వల్ల మొక్కలు సమానంగా పెరగడంతో పాటు గాలి ప్రసరణ మెరుగుపడి నిర్వహణ సులభమవుతుంది. (నల్ల తామర పురుగు మరియు మిరప ఆకు ముడత వైరస్) ను తట్టుకొనే హైబ్రిడ్లను ఎంపిక చేయాలి. అర్క తేజస్వి హైబ్రిడ్ సాగుకు సిఫారసు చేయబడుతుంది.
  - తక్కువ వర్షపాతం (ఎల్నినో) పరిస్థితుల్లో, నర్సరీలో తేలికపాటి మరియు తరచుగా నీరు అందించి నేల తేమను నిలుపుకోవాలి. వరిగడ్డి లేదా ఇతర సేంద్రీయ మల్చింగ్ ఉపయోగించి తేమను సంరక్షించాలి. అధిక ఉష్ణోగ్రతల సమయంలో 50% షేడ్నెట్ ఏర్పాటు చేసి మొక్కలను వేడి ఒత్తిడి నుంచి రక్షించి మంచి మొక్కల పెరుగుదలను సాధించాలి.

పండ్లు

- **మామిడి**
    - ఆకుగూడు కట్టే పురుగుల గూళ్లను వెదురు కర్రలతో దులిపి, క్లోరిపైరిఫాస్ @ 2 మి.లీ./లీ. లేదా ఎసిఫేట్ @ 1.5 గ్రా./లీ. పిచికారీ చేయాలి.
    - కాండం తొలుచు పురుగు ఉన్నట్లయితే, గట్టి ఇనుప తీగను కాండం లోపలికి చొప్పించి బయటికి లాగి చంపివేసి, రంధ్రాలలో క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. మందును 1 మి.లీ. నీటికి కలిపిన ద్రావణాన్ని లేదా పెట్రోలు లేదా అల్యూమినియం ఫాస్ఫైడ్ బిళ్లలను వేసి, బంకమట్టితో మూయాలి.
    - కొత్తగా చిగురించిన ఆకులపై కార్బెండజిమ్ మందును లీటరు నీటికి 1 గ్రాము చొప్పున కలిపి పిచికారీ చేయాలి.
    - కొత్తగా వచ్చే చిగురులపై సూక్ష్మధాతు పోషకాల లోపాలు తలెత్తే అవకాశం ఉన్నందున, లీటరు నీటికి 2 గ్రాముల ఫార్ములా–4 సూక్ష్మధాతు పోషక మిశ్రమాన్ని కలిపి పిచికారీ చేయడం ద్వారా ఈ లోపాలను నివారించవచ్చు.
- **జామ**
    - టీ దోమ మరియు గజ్జితెగులు యొక్క సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను, ఎండుపుల్లలను సేకరించి నాశనం చేయాలి మరియు తరువాత ల్యామ్డాసైహలోత్రిన్ @ 0.5-1.0 మి.లీ/లీటరు + (కార్బెండజిమ్ + మాంకోజెబ్)@ 2 గ్రా/లీ చొప్పున పిచికారీ చేయాలి.
    - తగినంత తేమ ఉన్నప్పుడు 5 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు గల ప్రతి చెట్టుకు బాగా చివికిన పశువుల ఎరువు (సుమారు 75 కిలోలు) ప్రతి చెట్టు పాదులో వేయాలి. అలాగే, సిఫారసు చేసిన మోతాదులో 545 గ్రా. యూరియా + 1,250 గ్రా. SSP + 425 గ్రా. పొటాష్ (MOP) వేయాలి.
- **నిమ్మ మరియు బత్తాయి**
    - బత్తాయి మరియు నిమ్మలో పరిపక్వతకు వచ్చిన 'అంబే బహార్' (జనవరి–ఫిబ్రవరిలో పూత, జూలై–ఆగస్టులో కోత) పంటను కోయాలి.
    - తగినంత వర్షం పడకపోతే, నిమ్మ మరియు బత్తాయి తోటలలో మొక్కల పెరుగుదల కోసం నీటిపారుదల ద్వారా నేలలో తగినంత తేమను కాపాడుకోవాలి.
    - బత్తాయిలో లీఫ్ మైనర్‌ను నియంత్రించడానికి, ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.
- **నేరేడు** - చెట్ల చుట్టూ నీరు నిల్వకుండా కాలువలు ఏర్పాటు చేయాలి. అధిక తేమ ఉన్న సమయంలో తోటలను తరచూ పరిశీలించి పురుగులు, తెగుళ్లను గుర్తించాలి. సిఫార్సు చేసిన ఎరువులు మరియు మొక్కల సంరక్షణ చర్యలను వర్షాల మధ్య వచ్చే పొడి రోజుల్లో చేపట్టాలి. భారీ వర్షాలు లేదా బలమైన గాలుల వల్ల దెబ్బతిన్న కొమ్మలను కత్తిరించి తొలగించాలి. దీంతో వ్యాధుల వ్యాప్తి తగ్గుతుంది.

**ఔషధ మరియు సుగంధ మొక్కలు**

- **పసుపు**
  - యూరియా 50 కేజీలు మరియు పోటాష్ 25 కేజీలు ఒక ఎకరాకు ఉండే విదంగా పై పాటుగా చల్లుకోవాలి.
  - మెటలాక్సిల్ + మాంకోజెబ్ (2.0 మీ.లి/ఒక లీటరుకు ) ఉండే విదంగా మొక్కల మొదళ్ళ దగ్గర పోసుకోవడం గాని లేదా డ్రిప్ ద్వారా ఇవ్వడం ద్వారా దుంప కుళ్ళుని నివారించవచ్చు.
- **అల్లం**
  - యూరియా 54 కేజీలు ఒక ఎకరాకు ఉండే విదంగా పై పాటుగా చల్లుకోవాలి.
  - మెటలాక్సిల్ + మాంకోజెబ్ (3.0 గ్రా /ఒక లీటరుకు ) ఉండే విదంగా మొక్కల మొదళ్ళ దగ్గర పోసుకోవడం గాని లేదా డ్రిప్ ద్వారా ఇవ్వడం ద్వారా దుంప కుళ్ళుని నివారించవచ్చు. వేప పిండిని 200 కేజీలు ఒక ఎకరాకు ఉండే విదంగా పైపాటుగా చల్లుకుని నీరందించడం ద్వారా దుంప కుళ్ళుని అరికట్టవచ్చు
- **ఆయిల్ పామ్**
  - వర్షాకాలంలో ముందు జాగ్రత్తగా కొమ్ము పురుగు నివారణకు ప్రొపికోనాజోల్ + డైఫెనోకోనాజోల్ @ 1 మి.లీ./లీటర్ లేదా కార్బెండాజిమ్ + మాంకోజెబ్ @ 3 గ్రా./లీటర్ + స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ @ 2 గ్రా./లీటర్ మిశ్రమంతో ద్రావణాన్ని తయారు చేసి, మొక్క మొవ్వ భాగం గెలల మీద మరియు పాదు భాగంలో తడిచేలాగా పిచికారి చెయ్యాలి.
  - గానోడెర్మాతెగులుసోకిన ఆయిల్ పామ్ మొక్కలకు ఈ క్రింది పద్ధతులలో చికిత్స చేయాలి: ప్రొపికోనజోల్ (ఒక్కో ఆయిల్ పామ్ మొక్కకు 40 లీటర్ల నీటిలో 80 మి.లీ. మందుకలిపి) తో నేలను తడపడం, పైరాక్లోస్ట్రోబిన్ + టెబుకోనజోల్ (100 మి.లీ. నీటిలో 10 మి.లీ.) తో కాండానికి ఇంజెక్షన్ చేయడం, మరియు కాండానికి శస్త్రచికిత్స చేసి, ఆ తరువాత కార్బెండాజిమ్ + మాంకోజెబ్ (1 లీటరు నీటిలో 10 గ్రాములు) పేస్టులా పూయాలి.
  - సంచి పురుగు, ఆకు సాలెపురుగు మరియు గొంగళి పురుగుల నివారణకు, లాంబ్డా సైహలోత్రిన్‌ను లీటరు నీటికి 1 మి.లీ. చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

**పూలు**

- **బంతి మరియు చామంతి** - పువ్వుల నాణ్యతను మెరుగుపరచడానికి ప్రతి రెండు వారాలకొకసారి లీటరు నీటికి 5 మి.లీ. సూక్ష్మపోషకాలను మరియు లీటరు నీటికి 3 మి.లీ. 13:0:45 ఎరువును పిచికారీ చేయాలి.

- **చైనా ఆస్టర్** - ఎకరానికి 500 గ్రాముల చొప్పున నర్సరీలో విత్తనాలను విత్తి తెగుళ్లను నివారించడానికి లీటరు నీటికి 2 గ్రాముల క్యాప్టాన్‌ను ముందస్తు నివారణగా పిచికారీ చేయాలి.